మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్

- కేఎల్ఐ కాల్వలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కేఎల్ఐ కాల్వలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, ఆగస్టు 13 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికలను తయారు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని, యాక్షన్ ప్లాన్ వర్షాలు కురియక ముందే ఏప్రిల్ నెలలోనే తయారు చేసుకున్నట్లు అయితే రైతుకు ఎంతో లాభం చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని గుండాల సమీపంలోని కేఎల్ఐ డీ-82 కాల్వను పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు, 24 గంటల ఉచిత విద్యుత్, భూమి యొక్క స్వరూపాన్ని గుర్తించి రైతులు యే యే పంటలు సాగు చేయాలనే ప్రణాళికలు తయారు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి రైతు వ్యతిరేక పార్టీ అని అన్నారు. -మిగతా4లో..

కస్తూర్భా గాంధీ విద్యాలయంలో

డ్రైనేజీ లేక ఇబ్బందులు

● విద్యార్థులు వాడుకున్న నీరు చేరి హాస్టల్ పక్కనే మురికి గుంటగా తయారు!

డ్రైనేజీ లేక కస్తూర్భా గాంధీ విద్యాలయం పక్కన మురుగుగుంటగా మారిన దుస్థితి

లింగాల,ఆగష్టు 13 ప్రభాతవార్త: డ్రైనేజీలు లేక విద్యార్థులు వాడుకున్న నీళ్ల హాస్టల్ పక్కన చేరి ఒక మురుగు గుంటలాగా తయారైంది. ఇది లింగాల మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ విద్యాలయం పక్కన దుస్థితి. విద్యార్థులు వాడుకున్ననీరు చేరి మురికి గుంటగా తయారైంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మేజర్ గ్రామ పంచాయతీ అయిన లింగాలలో పారి శుద్ధ్యం పేరుతో లక్షల్లో ఖర్చు చేసిన హాస్టల్లో దగ్గర మాత్రం మురుగునీరు, అపరిశుభ్రత దర్శనమి స్తున్నాయి. హాస్టల్ పక్కన మురుగునీరు నిల్వడంతో దుర్వాసన వెదజల్లి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తద్వారా దోమలు ఇతర రోగకారక క్రిములు మురుగు నీటిపై చేరి విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. మురుగు నీటితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలోనే ఎంపిడిఓకు, గ్రామ పంచాయతీ కార్యాలయానికి పలుమార్లు విన్న వించుకున్న పట్టించుకునేవారు కరువైనట్లు హాస్టల్ వార్డెన్ పేర్కొన్నారు. ఇంతే కాకుండా కస్తూర్భా గాంధి విద్యాలయం వెనక నుంచి బాలుర వసతి గృహం నుంచి నీళ్లు కూడా ఇక్కడే కలిసి గుంటలాగా తయారై దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ఆమె తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి డ్రైనేజీ నిర్మించేందుకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

బస్సులు నడపాలని రాస్తారోకో

విద్యార్థుల రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం నాయకులు మండ్ల కృష్ణయ్య

వీపనగండ్ల ఆగష్టు 13 ప్రభాతవార్త : మండలంలోని కొల్లకుంట బొల్లారం గ్రామం మీదుగా వనపర్తి కొల్లాపూర్‌కు బస్సు నడపాలని మంగళవారం నాడు నర్సాయిపల్లి మీదుగా కొల్లాపూర్ వెళ్లే రోడ్డుపై బొల్లారం అడ్డరోడ్డు చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బొల్లారం గ్రామ ప్రజలు ఆందోళన నిర్వహించి రస్తారోకో చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గతంలో వనపర్తి డిపో ఉన్న అప్పుడు కొర్లకుంట బొల్లారం పెంట్లవెల్లి కొల్లాపూర్‌కు వనపర్తి నుండి బస్సులు నడిపేదని అటు తర్వాత ఈ గ్రామాల మీదుగా బస్సులు నడపడం లేదని వారు తెలిపారు.వనపర్తికి కొల్లాపూర్ పోయేటటువంటి ప్రజలు అనేక ఇబ్బందులు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. హైదరాబాదు సదూర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సులు లేవని ఉదయం 7 తర్వాత వీపనగండ్ల మండల కేంద్రానికి బస్సు కలదు అని తర్వాత బస్సులు లేవని ఆయన తెలిపారు. తక్షణమే బస్సు నడవకపోతే నర్సాయిపల్లి వనపర్తి మీదుగా తిరిగేటటువంటి కొల్లాపూర్ బస్సులను స్తంభింప చేస్తామని వారు కొల్లాపూర్ డిపో మేనేజర్‌కు హెచ్చరించారు.ఈ తరుణంలో కొల్లాపూర్ డిపోకు సంభందించిన ప్రత్యేక అధికారి రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు, ప్రజల దగ్గరికి వెళ్లి తక్షణమే బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు ,నాగిరెడ్డి సిపిఎం మండల నాయకులు మండల కృష్ణయ్య ,కొర్లకుంట మాజీ సర్పంచ్ నారాయణ ఆ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

భారతదేశం భద్రంగా ఉందంటే

నరేంద్రమోడీ నాయకత్వమే కారణం

● పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ

తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి డికె అరుణ

నారాయణపేట టౌన్,ఆగష్టు 13 ప్రభాతవార్త: భారతదేశం భద్రంగా ఉందంటే ప్రధాని నరంద్రమోడీ నాయకత్వమే కారణమని పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీని ప్రారంభించారు. అంతకు ముందు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతరత్న బిఆర్ అంబేద్కర్‌తో పాటు నేతాజీ సుభాష్ చంద్రబోస్, స్వాతంత్ర వీర సవర్కర్ దివంగత స్వాతంత్ర సమరయోధడు, మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి, విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం డికె అరుణ మాట్లాడుతూ భారత దేశం భద్రంగా ఉందంటే కేవలం నరేంద్ర మోడీ నాయ కత్వమే కారణమని, అటు బంగ్లాదేశ్‌లోను ఇటు పాకిస్తాన్‌లోని మరోవైపు శ్రీలంకలోను అన్నమో రామ చంద్ర అంటూ బాధపడుతున్న తరుణాన భారత ప్రధాని నరేంద్ర మోడీ సైనికపరమైన పటిష్టమైన చర్యలతో దేశ భద్రతను బాధ్యత వహిస్తున్నారు. ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు తన ఇంటిపైన ఘర్ ఘర్ జెండా హర్ ఘర్ జెండా పేరిట ప్రధాని నరేంద్రమోడీ పిలుపునందుకుని మన ఇళ్లపై జాతీ జెండాను ఎగురవేసి జాతీయ స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగూరావు నామోజీ, మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుబంగ్లా సుదర్శన్‌రెడ్డి, కొత్తకాపు రతంగపాండురెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు సత్యయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ జికె నర్సింలుయాదవ్, మండల ఇంఛార్జి సత్య రఘుపాల్‌రెడ్డి, మండలఅధ్యక్షులు బైరంకొండ సాయిబన్న,పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, జిల్లాకార్యవర్గ సభ్యులు బిల్డర్ వెంకట్‌రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిపల్లి, రాము, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యాంసుందర్‌గౌడ్. యువమోర్చా అధ్యక్షులు భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి కమలాపురి శ్రీనివాస్,యువకులు, మహిళలు, పుర‌ప్రజలు భారీ ఎత్తునపాల్గొనికార్యక్రమాన్నిజయప్రదం చేశారు.

గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ తీసుకోవాలి

-వీసీలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డి. అనసూయ (సీతక్క)

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి డి అనసూయ (సీతక్క)

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 13 ప్రభాతవార్త: గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను సూచించారు. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్ఛదనం,స్వయం సహాయక సంఘాల బలోపేతంపై అదనపు కలెక్టర్లు జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంగళవారం రాష్ట్ర బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుధ్య కార్మికుల వరకు బాగా కష్టపడ్డారని తెలిపారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందిని ఆగస్టు 15న సన్మానిస్తామన్నారు. గతంతో పోలీస్తే ఎక్కువ పని జరిగిందని, కానీ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మండలాల వారిగా రివ్యూలు చేసి సమగ్ర నివేధికలు ఇవ్వాలని సూచించారు. ఇక నుంచి ప్రతి నెల మూడు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ కొనసాగుతుందన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. పారిశుధ్య లోపాలపై ప్రతికల్లో వార్తలు వస్తే సరిదిద్దాలని అన్నారు. సర్పంచ్ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలన్నారు. జీపీ ప్రత్యేకాధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు.ప్రతి రోజు సిబ్బంది అటెండెన్స్‌తో పాటు వారు చేసిన పనుల వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాంలు సిద్ధం చేసి పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యత్వాన్ని కోటికి మందికి చేర్చాలన్నారు. మహిళా శక్తి ప్రొగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళా శక్తిలో చేర్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సీతారామారావు, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేష్, జెడ్పీ సీఈఓ దేవసహాయం, అదనపు డీఆర్డీఏ రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 13 ప్రభాతవార్త : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ఆపకుండా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇటీవల జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఇకముందు కూడా కొనసాగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందని సూచించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శిస్తూ ఎక్కడా చెత్తా చెదారం లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన గ్రామ పంచాయతీ నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇందిర మహిళా శక్తి కింద షెడ్యూల్డు కులాలు, తెగల ప్రాంతాల్లో ఇంకా ఎవరైనా స్వయం సహాయక బృందాలు సభ్యత్వం లేని వారిని గుర్తించి సభ్యత్వం చేర్పించాలని సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు శిక్షణ ఇచ్చి చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఆగష్టు 5 నుండి 9 వరకు నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని బాగా నిర్వహించిన మండలాలకు, గ్రామపంచాయతీలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు ఇవ్వాల్సిందిగా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లాలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆదేశించారు. చెత్తను రోడ్డు పైన, బయట పడేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని డి.పి ఓ ను ఆదేశించారు. గ్రామ రహదారి పొడవునా, లే అవుట్ ఖాళీ స్థలంలో మొక్కలు నాటించాలని ఆదేశించారు. మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ఇచ్చి యూనిట్లు నెలకొల్పే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, పిడి డి ఆర్డిఓ ఉమాదేవి, జెడ్పి సీఈఓ యాదయ్య, డిపిఓ రమణమూర్తి, అడిషనల్ డి ఆర్ డి ఓ నాగేంద్ర, జిల్లా వైద్యశాఖ తరపున డాక్టర్ సాయినాథ్ డిఎల్పిఓ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా అధికారులు

శ్రీధర్‌రెడ్డి హత్యను త్వరగా ఛేదించాలి

● త్వరలో డిజిపి కార్యాలయం ముట్టడి
● న్యాయం కోసం హైకోర్టులో పిటిషన్ వేస్తాం
● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

చిన్నంబావి,ఆగష్టు 13 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ నేత బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్యను సిట్ అధికారులు త్వరగా తేల్చాలని, ఈ హత్యలో పాల్గొన్న ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, దోషులను పట్టుకొని చట్ట ప్రకారం శిక్ష విధించాలని రాష్ట్ర డిజిపి, సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నంబావి మండల పరిధిలోనిలక్ష్మీపల్లిలో మృతుడు శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని అభిలాష్‌రావు ఇంట్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి హత్య జరిగి 3 నెలలు అవుతున్న హత్య కేసుపై పురోగతి లేదని ఆయన అన్నారు. కొందరు పోలీస్ అధికారులు మంత్రిజూపల్లి కనుసన్నల్లో పని చేస్తున్నారని ప్రత్యేకంగా పోస్టింగ్ తెప్పించుకుని అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. పోలీసుల తీరు పోలీస్ వ్యవస్థనే నిర్వీర్యం చేసే విధంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం వాళ్ల పనితనాన్ని మాపించి ప్రజల్లో నమ్మకాన్ని కల్పించాలని అన్నారు. హత్యకు గురైన బొడ్డు శ్రీధర్‌రెడ్డి తల్లిదండ్రులు పిటిషన్ ఇస్తే మార్చి రాయమంటూ పోలీసులు ఒత్తిడి చేయడంతోనే పోలీసులు పనితీరు అర్థమవుతుందని అన్నారు. నియోజకవర్గంలోని సంఘటనపై మంత్రి మతి భ్రమించి చనిపోయిన శ్రీధర్‌రెడ్డిపై నీచమైన నిందారోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. నిస్పక్షపాతంగా ఎంక్వయిరీ చేయాలని పోలీసులను డిజిపిని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించి నెలరోజులు కావస్తున్నా ఎలాంటి పురోగతి లేదని అన్నారు.ఈ కేసు మీద సీఎం చెప్పినట్లుగానే సిట్ పనిచేయకపోతే డిజిపి ఆఫీస్ ముందు శ్రీధర్‌రెడ్డి తల్లిదండ్రులతో ధర్నా చేపడతామని హెచ్చరించారు.లేదంటే అధికారులపై, ప్రభుత్వంపై హైకోర్టులో పిటిషన్‌దాఖలు చేసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించా రు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి,తండ్రి బొడ్డుశేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ నియోజకవర్గనాయకులు అభిలాష్‌రావు, మాజీ ఎంపిపి సోమేశ్వరమ్మ, మాజీ జడ్పీటిసి వెంకటరమణమ్మ, చిన్నారెడ్డి, రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఆగస్టు13 ప్రభాతవార్త: అంబేద్కర్ ఆశయ సాధనకుప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సమానత్వం, సమన్యాయం, అందరికి అభివృద్ధి ఫలాలు అందాలని ఆశించని దార్శనికుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. కల్వకుర్తి మున్సిపాలిటి తిమ్మరాశిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరవీరుల స్థూపం విగ్రహాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత రహిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన జాతీయ వాది అంబేద్కర్ అని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.పపంచంలోనే ఉత్తమ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మన్ననలు పొందిన మేధావి అని తెలిపారు. అందరికి సమాన హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్‌కు ఆ రోజుల్లో కనీసం తరగతి గదిలో కూర్చొని చదువుకునే అవకాశం లేదని, అయిన ప్పటికి ప్రపంచ మేధావి అయ్యారని, నేటి విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తున్న తరుణంలో బాగా చదువుకొని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతనే కాకుండా గొప్ప ఆర్థిక వేత్త అని తెలిపారు. కులమత తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు సమానమనే కాకుండా ప్రతి ఒక్కరు ఆర్థిక స్వాలాంబన సాధించాలని కోరుకున్నారు. బ్రిటిష్ వారు భారత రూపాయి విలువను పెంచి వ్యాపారం చేసుకుంటుంటే అంబేద్కర్ భారత ప్రజల శ్రేయస్సు కొరకు రూపాయి విలువను తగ్గించారని గుర్తు చేశారు. పన్ను కట్టే ధనవంతులకు, విద్యావంతులకే అప్పుడు ఓటు హక్కు ఉండేదని, ప్రతి ఒక్కరికి ఓటు హక్కును రాజ్యాంగం ద్వారా కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయాలనుఆయన నేర్పినవిలువలను కాపాడాల్సిన బాధ్యత నేటి విద్యార్థులు, యువతపై ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యేలతో పాటు పలువురు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు రవి, గోరటి శ్రీను, లింగారెడ్డి, గ్రామస్తులు, అంబేద్కర్ వాసులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

◆ మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి



పంద్రాగస్టు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు13 ప్రభాతవార్త: పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ డి. జానకితో కలిసి అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్‌తో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఆర్‌డిఓ నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇన్సర్మేషన్ ఇంజనీర్ ఇస్రా తదితరులు ఉన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో సీటింగ్, బందోబస్తు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, పారిశుధ్య ఏర్పాట్లపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు.

అనుమతి లేకుండా నిర్వహిస్తున్నక్లినిక్‌ల తనిఖీ

ఇటిక్యాల ఆగష్టు 13ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఆర్.ఎం.పి డాక్టర్లుగా ప్రజలకు వైద్యం అందిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను మంగళవారం జిల్లా మాత శిశు సంరక్షణ ఇన్చార్జి అధికారి డాక్టర్ ప్రసూన రాణి సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్. కె సిద్ధప్ప ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా అధికారులు తనిఖీలు చేసి ప్రథమ చికిత్స కేంద్రాలలో అధిక మొత్తంలో మందులు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్, క్యాల్షియం ఇంజక్షన్స్,బీ కాంప్లెక్స్ ఇంజక్షన్స్, చిన్నపిల్లలకు ఇచ్చే సిరప్స్. నేబులైజర్ పెద్దలకు ఇచ్చే యాంటీ బాయాటిక్ ఇంజక్షన్స్,ఆస్తమా రోగం కుకు సంబంధించిన మెడిసిన్స్,వివిధ ప్రేవేటు ఆసుపత్రులకు సంబంధించిన రెఫరల్ స్లిప్పులు ఉండడం,ఐ.వి స్టాండ్స్, బెడ్స్ గమనించారు, అదేవిధంగా రక్త పరీక్షల కొరకు దగ్గర్లోని ల్యాబ్‌లకు రోగులను రెఫర్ చేసి టెస్టులను చేయించి చికిత్సలు కూడా చేస్తున్నట్లు అధికారులు వారి దగ్గర ఉన్న రోగుల టెస్ట్ రిపోర్టులను జిల్లా అధికారులు గుర్తించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న వారు ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న వారు ప్రథం చికిత్సలు చేస్తున్నందువల్ల ప్రథమ చికిత్స కేంద్రం బోర్టుపై డాక్టర్ సింబల్ ఉంచుకోవడం వల్ల,ప్రథమ చికిత్స కేంద్రాలలో ఎక్కువ మొత్తంలో మెడిసిన్స్, ఐవి స్టాండ్స్, బెడ్స్. క్లినిక్ సెట్ అప్ ఉన్నందువల్ల మోహన్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మూసి వేశారు. అనంతరం నివేదికను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికినివేదికను అందజేయడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలోమాతా శిశుసంరక్షణ ప్రొగ్రాం ఆఫీసర్‌డాక్టర్. ప్రసూనరాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, కె. మధుసూదన్ రెడ్డి డిప్యూటీ.డెమో, నరసయ్య హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఇంఛార్జ్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ప్రసూన రాణి

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

బాధితురాలికి చెక్కును అందజేస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ ఆగష్టు 13,ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని బూట్లం పల్లి గ్రామానికి చెందిన శారద గత కొన్ని రోజులుగా డయాలసిస్‌తో బాధపడుతున్న నేత నేపథ్యంలో ముఖ్య మంత్రి సహా యనిధి కోసం దరఖాస్తు చేదుకోగా వెంటనే మంజూర అయిందని ఆ గ్రామ సర్పంచ్ నాగన్న తెలిపారు.ఈ మేరకు మంగళవారం రోజు మొత్తం క్యాంపు కార్యాలయ ఆవరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతులమీదుగా బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైనటువంటి చెక్కును అందజేసినట్లుగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంక్‌ను పరిశీలించిన కమిషనర్

భూత్పూర్,ఆగష్టు 13,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గోవార్డు ఎస్సీ కాలనీ మంచినీరు సరఫరా అయ్యే ట్యాంక్ లీకేజి వల్ల ఇబ్బంధు లేర్పడుతోందని,స్థానిక వార్డు కౌన్సి లర్ గడ్డం నాగమ్మ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి నాల్గోవార్డును సందర్శించి వార్డులోని మంచి నీటి ట్యాంక్‌ను పరిశీలించారు.లీకేజీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ తన సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు గడ్డం యాదయ్య,మండి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ బంద్‌కు సహకరించాలి

మాట్లాడుతున్న హిందూ వాహిని సంఘం నాయకులు లింగన్న

ఆత్మకూర్ ఆగష్టు 13 ప్రభాతవార్త : బంగ్లాదేశ్‌లో హిందువుల పై కొనసాగుతున్న దాడులకు నిరసనగా బుధవారం రోజు హిందూ వాహిని సంస్థల ఆధ్వర్యంలో బంద్ చేపట్టిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బందుకు సహకరించాలని హిందూ వాహిని సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన హిందూ వాహిని సంస్థల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలగా కొనసాగుతున్న హిందువులకు రక్షణ లేకుండా పోయిందని హిందువుల ఆస్తులను లక్ష్యంగా చేసుకొని అక్కడి ముస్లిం సోదరులు దాడులు చేయడంం ఎంత మాత్రం సమంజసం కాదని వారు విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ లో హిందువులపై కొనసాగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో హిందూ వాహిని సంస్థల ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమా లకు పూనుకుంటామని వారు హెచ్చారించారు. ఆత్మకూరు బంద్ చేపట్టిన నిత్యంలో ప్రతి ఒక్కరూ వ్యాపారస్తులు కూడా స్వచ్ఛదనంగా సహకరించాలని హిందువులపై జరుగుతున్న దాడులను ముక్త కంఠంతో ఖండించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని హిందూ వాహిని సంఘాల సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూలిన మట్టి మిద్దే.. తప్పిన ప్రమాదం

ఇంటిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు ఆగష్టు 13 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో ప్రమాదవశాత్తు గొల్ల శారదమ్మ ఇంటిపై కప్పు పడిపోయి ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు హరికుమార్ వారి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరిగింది.ప్రభుత్వం దృష్టికి పరిస్థితి వివరించి ప్రభుత్వ పరంగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దశరథ ,గొల్ల గోపాలు, పాలెం గోవిందు ,రాజు పాల్గొన్నారు.

మృతుని కుటంబానికి ఆర్ధిక సాయం

బాధితులకు ఆర్ధిక సాయం అందిస్తున్న నాయకులు

పెబ్బేరు ఆగష్టు 13 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం కొత్త సుగురు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం లక్ష్మన్న చనిపోవడంతో వారి భార్య బాలమ్మకి 5000 రూపాయలు ఆర్ధిక సాయం చేయడం జరిగింది. అలాగే అదే గ్రామానికి చెందిన టువంటి పెరాలిసిస్ బాధిత రాలు ఆశమ్మకి 3000 రూపాయలు ఆర్ధిక సాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు సుగూరు నరసింహ, మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాముడు,గోవింద ,మహేందర్, శాంతన్న, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

ఆత్మకూర్ ఆగష్టు13 ప్రభాతవార్త: నూతన చట్టాల మేరకు ట్రాఫిక్ నిబంధనలో పాటించని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆత్మకూరు ఎస్సై నరేందర్ వెల్లడించారు. మంగళ వారం ఆయన ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ట్రాఫిక్ చట్టాలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని లేనిపక్షంలో భారీగా నిర్మాణాలు ఉంటుయని ఆయన హెచ్చరించారు. అన్నింటికంటే ముఖ్యంగా మైనర్ అబ్బాయిలకు బైకులు ఇచ్చిన పక్షంలో వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు ఉంటాయని అంతేకాకుండా త్రిబుల్ రైడింగ్ మొబ్బైల్ వాడుతూ వాహనాలు నడపడం వంటి చర్యలు మానుకోవాలని ఆయన తెలిపారు.ట్రాఫిక్ నిబంధనల అమలు విషయంలో ప్రతి ఒక్కరూ పోలీస్ యాంత్రాంగానికి సహకారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చేతి వృత్తులపై మహిళలకు శిక్షణ

వ్యవస్థాపకురాలు రత్నకుమారితో శిక్షణ పొందుతున్న మహిళలు

గద్వాల ఆగష్టు 13,ప్రభాతవార్త: రాజ్ కుమార్ షౌండేషన్ ద్వారా మహిళలకు చేతివృత్తులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి మహిళలను సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా కృషి చేస్తు న్నామని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బి.రత్నకుమారి తెలిపారు. అలంపూర్ చౌరస్తాలోని తమ కార్యాలయంలో మహిళలకు చేతి వృతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు .మహిళలు బాగుంటే ఒక కుటుంబ ,సంఘ సమాజ బాగుంటుదన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న మహిళ ఎవరి మీద ఆదార పడకుండ తన కాళ్ళపై తాను నిలబడే విధంగా అయా చేతి వృత్తులు అయినటువంటి టైలరింగ్,బ్యూటిషను,ఎంబ్రాయిడింగ్,ముగ్గుమువర్క్,ఇడ్లీరవ్వ తయారి, రాగులు సజ్జలు ప్యాకింగ్,వాటిపై శిక్షణ నిర్వహిసున్నట్లు తెలిపారు .శిక్షణ అనంతరం వారి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. అశక్తి ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని రాజ్‌కుమార్ షౌండేషన్‌వ్యవస్తాపకురాలు రత్నకుమారి తెలియచేశారు .వివరాలకు 9701433439, 80746 34576 కు సంప్రదించగలరని ఆమె కోరారు.

ప్రమాదాలకు నిలయంగా మూలమలుపు

పెబ్బేర్ ఆగష్టు 13 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి వెళ్లే రోడ్డు ఊరు దగ్గర మూలమలుపు కరెంటు స్తంభం కాలువ ప్రమాదకంగా మారింది .పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందికంగా ఏర్పడింది దీనివలన బస్సులకు ఆటోలకు మూలమలుపు ఉండడం వలన వన్ సైడ్ అయి కింద పడే ఛాన్స్ చాలా ఎక్కువగా ఉంది టూ వీలర్ వాహనదారులు చాలామంది స్లిప్ అయి కింద పడ్డారు గత ఆరు నెలల నుంచి ఈ రోడ్డు ఇలానే కొనసాగుతుంది కానీ గ్రామ అధికారులు కానీ ఆర్ అండ్ బి అధికారులు కానీ దీనిని చూసేవాళ్ళు లేరు కానీ ఇప్పుడైనా మేల్కొని అధికారులు దీని మరమ్మతులు చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా త్వరగా మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

గుంతలు పడిన రోడ్డు .. కరెంటు స్తంభం ఉన్న దృశ్యం

సమస్య వస్తే పరిష్కారం చూపడమే కాకుండా ఆదుకోవడం కూడా చేయాలి

● నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

కోయిల్‌కొండ,ఆగష్ట 13 ప్రభాతవార్త: ఆపద ఉందంటే ఆదుకోవడానికి సివిఆర్ భవన్ తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటా య్నది సంఘటన మరోసారి నిజం చేస్తూ సోమవారం రాత్రి నారాయణ పేట సివిఆర్ భవన్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నియోజకవర్గ పరిధిలో కోయిల్‌కొండ మండలం వింజమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పాతర్లగడ్డ తండాలోని నిరుపేద కుటుంబానికి చెందిన రాజునాయక్ తనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో ఉన్న శ్రీసిటి కాలేజీలో త్రిబుల్ ఐటి (ఇండియ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) కోర్సులో సీటు సాధించడం జరిగిందని, మంగళవారం రోజుల్లోపు రెండు లక్షల ఫీజు కట్టాలని, లేదంటే సీటు మరొకరికి కేటాయిస్తామని కాలేజీ యాజమాన్యం చెప్పడం జరిగిందని తనకు చదువుకోవడం అంటే ఇష్టమని కష్టపడి ఇంత వరకు చేరుకున్నానని, ఇప్పుడు 2 లక్షల 48 వేలు ఫీజు చెల్లిస్తే గాని చదువుకునే అవకాశం లేదని, నిరుపేద రైతు కుటుంబానికి చెందిన తన దగ్గర కొంత మొత్తం నగదు ఉన్నకాని పూర్తి స్థాయిలో ఫీజు చెల్లించే స్థోమత లేదని, ఆర్థిక సహాయం అందించాలని సోమవారం రాత్రి సివిఆర్ భవన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డిని విద్యార్థి బనావత్ శ్రీనివాస్ తన తల్లితో కలిసి ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యాడు.ఎలాగైనా తన చదువు ఆగకుండా చూడాలని కోరడంతో ఆ విద్యార్థి చదువుకోవాలనే తపనకు, అతడి ఆర్థిక పరిస్థితికి చలించి పోయిన మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు సమయం లేకపోవడంతో మరో ఆలోచన లేకుండా వెంటనే కొంత మొత్తంలో నగదును ఆ విద్యార్థి రాజు నాయక్‌కు అందజేశారు. మేనమామ చేసిన మంచిని చూసి అదే స్ఫూర్తితో అక్కడే ఉన్న నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి సైతం ఆ విద్యార్థికి నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించారు. తమ నాయకులు చేసిన మంచి పనికి తాము కూడా భాగస్వామ్యం అవుతూ అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ మండలాల, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు స్పందించి తాముసైతం తమ నాయకుల బాటలో స్వచ్ఛందంగా ముందుకొచ్చి అందరు కొంత ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు. నిమిషాల వ్యవధిలోనే ఫీజు కట్టేందుకు అవసరమైన రెండు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలకు గాను లక్ష డెబ్భై మూడువేల రూపాయలు నగదు జమచేసి స్ఫూర్తిని చాటారు. అనంతరం ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి విద్యార్థి బనా వత్ శ్రీనివాస్‌కు వెంట వచ్చిన అతడి తల్లికి మొత్తం 1.73 లక్షల రూపాయలను అందజేశారు. అంతే కాకుండా ఇంటికి చేరుకోవడానికి ఆలస్యం కావడంతో బైక్‌పై రాత్రి వేళ వెళ్లకుండా, సివిఆర్ భవన్‌లో ఇరువురికి భోజనం,బస ఏర్పాటు చేయించి వారిని మంగళవారం ఉదయమే సొంత గ్రామానికి ఎమ్మెల్యే పంపించారు. సమస్య వస్తే పరిష్కారం చూపడమే కాకుండా ఆపద వస్తే ఆదుకోవడం కూడా చేయాలనే మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి అమలు చేసి మాపించిన విధంగా అందరు స్పందించి నిరుపేద విద్యార్థి చదవు కోసం ఆర్థిక సహాయం అందించిన నాయకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికరెడ్డి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో కొనసాగాలని కోరారు.అదేవిధంగా మంచిగా చదువుకుని తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి విద్యార్థి బనావత్ శ్రీనివాస్‌కు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బండి యాదవ్‌కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనేతలు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి

ఆత్మకూర్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

ఆత్మకూర్ ఆగష్ట13 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ డీగ్రీ వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజు పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహశీల్దార్ రాజు, ఆర్ఐ జయమ్మ తదితరులకు వినతి పత్రాలు సమర్పించారు. గత సంవత్సరం నుండి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించక పోడంతో ఆయా కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయ కుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసిఆర్ ప్రభుత్వ హయంలో దాదాపు 8 వేల కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యార్థులపై ప్రేమ కూపించిన విషయాన్ని మర్చిపోయారా అంటూ ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ డిగ్రీ బిఈడి వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన ఎనిమిది వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపకార వేతనాలను తక్షణమే చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు వెంకటేష్ ,గణేష్ ,అరవింద్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

● మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్

ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ కేశవ్, మున్సిపాలిటీ కమిషనర్ దశరథం

గద్వాల ఆగష్ట 13,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రజలు రోగాల భారిన పడకుండా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు.ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా త్రాగునీరు కలుషితం అవుతున్నాయని ,మంగళవారం అధికారులతో కలిసి జములమ్మ వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ మంచినీటి సరఫరాను చైర్మన్ బి.యస్ కేశవ్,మున్సిపాలిటీ కమిషనర్ దశరథం పరిశీలించారు .ఈ సందర్భంగా గద్వాల ప్రజలకు త్రాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు ఫిల్టర్ బెడ్ ను శుభ్రం చేసి మంచినీటి సరఫరా చేయాలనీ ,ఎక్కడ లీకేజీ లేకుండా చూడాలని మున్సిపాల్ డి,ఇ,ఏ.ఇ సంబంధించిన అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్,జనార్దన్ రామయ్య ,మున్సిపల్ అధికారులు డి.ఇ ఏ.ఇ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరులో అక్రమాలను అరికట్టాలి

104వ ప్యాకేజీ నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న రైతులు

పక్క రాష్ట్రానికి వృథాగా పోతున్న సాగునీరు

గద్వాల,ఆగష్ట13,ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలో తెలంగాణ నిధులతో ఎత్తిపోసిన సాగునీరు కర్ణాటక వాగుల పాలవుతున్నాయని,నిదులు మన రాష్ట్రం ఇస్తే నీళ్లు పక్క రాష్ట్రాల పలవుతున్నాయని,సాగునీటి అక్రమాలను అరికట్టాలని 104 వ ప్యాకేజీ పరిధిలో వున్న తెలంగాణ రైతులు ఆరోపిస్తున్నారు ర్యాలంపాడు రిజర్వాయర్ కిందా 104 ప్యాకేజీ పరిధిలోని చివరి ఆయకట్టులో భాగంగా నిర్మించిన కాలువ ద్వారా సాగు నీరు కేటిదొడ్డి మండలం ,కొండాపురం గ్రామ మీదుగా గువ్వలదిన్నె ,ఇర్కిచేడు గ్రామాలకు పారుతోందని ,కాగ గువ్వలదిన్నె ఇర్కిచేడు గ్రామాల మధ్యలో సాగు నీరు కర్ణాటక యాపల్ దిన్నె వాగులో కలుస్తున్నాయని రైతులు వాపోతున్నారు.మధ్యలో చాలా గ్రామాలలో చెరువులు ఇంకా పూర్తి గా నిండలేదని వాటినీ నింపేందుకు నీటిని వదలాలని వారు కోరుతున్నారు .కాలువలు మరమ్మతులు చేసి నీటి వృథాను కాపాడాలని 104వ ప్యాకేజీ పరిధిలో వున్న రైతుల సాగునీటి అవసరాలకు అనుగుణంగాఅన్నిచెరువులకు నీళ్లు వదలాలని వారుఅధికారులను వేడుకుంటున్నారు.తెలంగాణరాష్ట్ర పరిధిని దాటికర్ణాటక రాష్ట్ర కాలువలోకి నీళ్లు వృథాగా పోతున్నాయని వాటినీ ఆరికట్టి ఇక్కడి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ

పోలీస్ కానిస్టేబుల్‌లను శాలువతో సత్కరిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి ఆగస్టు 13 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెబ్బేరు బస్టాండ్ సమీపంలో సోమవారం రాత్రి పెబ్బేరు పోలీసులు గస్తీ (బీట్) నిర్వహిస్తుండగా బస్టాండ్ సమీపంలో ఒక వ్యక్తి ఒక షాపు ముందర అనుమానస్పదంగా తిరుగుతుండగా అట్టి వ్యక్తిని విచారించి ఎవరు నీవు అని అడగగా అతను పోలీసు వారిని చూసి అక్కడ నుంచి పరిగెత్తి పోయినాడు అను మానం వచ్చి అట్టి షాపును పరిశీలించి చూడగా షాపు యొక్క షట్టర్ కొద్దిగా తీసి ఉండటంతో అక్కడ వెళ్లి చూడగా లోపల ఇద్దరు వ్యక్తులు దొంగతనం చేస్తుండగా పోలీసు వారు పట్టుకొని పెబ్బేర్ పోలీస్ స్టేషన్ నందు అప్ప చెప్పినారు. డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రాములునాయక్, కానిస్టేబుల్ రవి కుమార్,హోంగార్డ్స్ కరుణాకర్ గౌడ్, డ్రైవర్ మహేష్‌లను ఎస్పీ శాలువతో సత్కరించి అభినందించడం జరిగింది, అట్టి ఇద్దరి వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి విచారించగా వారు మేము షాపుల యొక్క దొంగ తనాలు చేయడం కాని పేబ్బేరుకు వచ్చినామని తెలిపారు. వారు దొంగతనం చేయడానికి ఉపయోగించినటువంటి ఒక ఇనుప రాడును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగింది. అందులో భాగంగానే ఎస్సై ఆదేశాల మేరకు విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ,వనపర్తి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని ఆర్ఐలు ,అప్పలనాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నల్ల చట్టాలపై ఏఐవైఎఫ్ నిరసన

నల్లచట్టాలపై నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు

వనపర్తి టౌన్ ఆగష్ట13 ప్రభాతవార్త: ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం అంబేద్కర్ చైక్ లో మూడు నల్ల చట్టాల ప్రతులను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజ్జ శ్రీనివాసులు మాట్లాడారు. దేశంలో మూడు నల్ల చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు.ఇది అత్యంత దుర్మార్గమైన, ప్రజా వ్యతిరేక చర్య అని దుయ్యబట్టారు. బలహీన వర్గాల ప్రజలను అక్రమంగా అరెస్టు చేసి జైల్లోపెట్టడం, మీడియా స్వేచ్ఛనుహరించటం, నిరసనతెలిపే హక్కుల ను హరిస్తూ నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలను అంబేద్కర్ విగ్రహాల వద్ద చట్టాల ప్రతులను తగలబెట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు.అందులో మంగళవారం వనపర్తిఅంబేద్కర్ చౌక్‌లో ప్రతులను దహనం చేస్తామన్నారు.ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్, ప్రధాన కార్యదర్శి కుతుబ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ల జిల్లా ఇంచార్జ్ జే రమేష్, వంశీ జానీ వాజిద్ మహమూద్ పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి

విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఎంఈఓ

పెబ్బేరు ఆగష్ట13 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం బునాదూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలనీ ఆకస్మికంగా తనిఖి చేసిన పెబ్బేరు మండల విద్యాశాఖ అధికారి జయరాములు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను తరగతి వారిగా వివిధ విషయాల వారీగా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు అభ్యసన దీపికలను నిరంతరం సాధన చేయించాలని, ప్లాన్ నిరంతరంగా అమలు చేయాలని ప్రైమరీ స్థాయిలోనే విద్యార్థులకు గుణాత్మక అంశాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు నాగశేష, దాయనందు,దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మూసాపేట,ఆగష్ట 13 ప్రభాతవార్త: మూసాపేట మండల కేంద్రంలో ఉన్న రెండు అంగన్‌వాడి సెంటర్లకు రెండు జతల యూనిఫామ్స్‌తో పాటు ప్రతిరోజు పాలు, పల్లిచిక్కి,అరటిపండు వంట గదిలో సామాను పిల్లలకు పాలు తాగడానికి కప్పులు, చెప్పులు మంగళవారం ఇవ్వడం జరిగింది. మూసాపేట మండల ఎంపిఓ అనురాధ, ఐసిడిఎస్ సిడిపిఓ ఇద్దరు మాట్లాడుతూ హెచ్‌బిఎల్ కంపెనీవారు చేస్తున్న ఈ సేవలు చాలా అద్భుతమన్నారు. హెచ్‌బీఎల్ కంపెనీ యాజమాన్యం వారు మండలంలోని కొన్ని అంగన్‌వాడి సెంటర్లను గత కొన్ని సంవత్సరాల నుండి దత్తత తీసుకుని అంగన్‌వాడి సెంటర్లకు అవసరమయ్యే సామాగ్రి యంత సమకూరుస్తున్నారు. వాళ్లు ఇచ్చే న్యూట్రిషన్ ఫుడ్ పిల్లలకు చాలా మంచిది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి మహెందర్,ఐసిడిస్ సిడిపిఓ అరుణ, సూపర్ వైజర్‌అనసూయ,హెచ్‌బిఎల్ తరపున సీనియర్ మేనేజర్ యాద గిరిరెడ్డి, హెచ్‌బిఎల్ స్టాఫ్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వెల్దండ ఎస్ఐ కురుమూర్తి

వెల్దండ ఎస్ఐ కురుమూర్తి

వెల్దండ, ఆగష్ట 13 ప్రభాతవార్త: అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కురుమూర్తి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ కురుమూర్తి మాట్లాడుతూ ఫోన్‌కు వివిధ రకాల యాప్‌లు, లింక్‌లు వ్యక్తిగత నెంబర్లకు పంపించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల మోసపోకుండా ఉండాలని, గుర్తు తెలియని నెంబర్ల నుంచి వచ్చే లింక్కులను ఓపెన్ చేయకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. లింక్‌లు ఓపెన్ చేస్తే మీ ఖాతాలో ఉన్న డబ్బులు పూర్తిగా మాయమయ్యే అవకాశం ఉంటుందని, ప్రజలు అత్యాశకు వెళ్లిమోసపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

మత్తుతో యువత భవిష్యత్తు చిత్తు: మత్తు పదార్థాలతో యువత ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందని, దేశానికి

పూర్వ విద్యార్థుల సహకారంతో కళాశాలను అభివృద్ధి చేశాం

◆ డా.బిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా.అప్పియ చిన్నమ్మ

◆ బదిలీపై వెళ్లిన అప్పియ చిన్నమ్మ, అధ్యాపకుడు శ్రీనివాసులుకు సన్మానం

జడ్చర్ల,ఆగష్టు 13 ప్రభాతవార్త: సాధారణ బదిలీలపై వెళ్లి జడ్చర్ల డా. బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ డా.అప్పియ చిన్నమ్మ, వృక్షశాస్త్ర విభాగ అధిపతి శ్రీనివాసులును వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రస్తుత ప్రిన్సిపల్ డా. జి. సుకన్య మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తూ విద్యార్థులను ఉన్నతమైన శిఖరాలలో నిలబెట్టడానికి చక్కని కార్యాచరణతో అంకితభావంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రస్తుత వృక్షశాస్త్ర విభాగ అధిపతి డా. డి.నర్మద మాట్లాడుతూ చారిత్రాత్మకమైన కళాశాలలో పని చేయడం సంతోషంగా ఉందని కళాశాల అభివృద్ధికి డిపార్టుమెంట్ అభివృద్ధికి ముందుకు కదలాలని కోరారు. సన్మానాన్ని గ్రహించిన పూర్వ ప్రిన్సిపల్ డా. అప్పియ చిన్నమ్మ మాట్లాడుతూ మూడు వసంతాల కాలంలో కళాశాలనుఅభివృద్ధి పథంలో నడపడానికి సహకరించినప్రతి ఒక్కరిని అభినందించారు. తాను చేసిన అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్ కోసమేనని, అందుకు పూర్వ

ప్రిన్సిపల్ అప్పియ చిన్నమ్మను, అధ్యాపకుడు శ్రీనివాసులును సన్మానిస్తున్న అధ్యాపక బృందం

విద్యార్థులు కూడా బాగా సహకరించారని కొనియాడారు. కళాశాలకు ఎ గ్రేడ్ సాధించటంలో అందరి సహకారం ఉందన్నారు. పూర్వ వృక్షశాస్త్ర విభాగాధిపతి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇదే కళాశాలలో విద్యార్థి జీవితాన్ని ప్రారంభించి తిరిగి ఇదే కళాశాలలో అధ్యాపకునిగా పనిచేసి కళాశాల అభ్యున్నతికి పాటు పడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పాలాది రామమోహన్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ఇంతకు ముందు సహకరించినట్లుగానే సహకరిస్తామని, అభివృద్ధిలో తాము పాలు పంచుకుంటామని తెలిపారు. మరొక పూర్వ విద్యార్థి కాల్వ రాంరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు తమ వంతు సహాయం అందిస్తామన్నారు. న్యాక్ ఎ గ్రేడ్ సాధించడానికి పాటుపడిన కళాశాల ప్రిన్సిపల్ అప్పియా చిన్నమ్మని వైస్ ప్రిన్సిపల్ న్యాక్ కో ఆర్డినేటర్ శ్రీనివాసులును అధ్యాపక బృందాన్ని మరొకసారి అభినందించారు. తెలంగాణ బొటానికల్ గార్డెన్ ద్వారా కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సదాశివయ్యను కొనియాడారు. అనంతరం డా. అప్పియ చిన్నమ్మ, శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం డా.సదాశివయ్య, డా.నర్మద, లత, శ్రీనివాసులు, కళ్యాణి నరసింహారావు, రాజేశ్వరి, వెంకటయ్య, పుష్పలత, నరసింహులు, పావని,రాఘవేంద్రరెడ్డి, వేణు,నాగరాజు, నందకిశోర్, ప్రతాప్ సూపరింటెండెంట్ జహీరా బీ, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అవయవదానంతో మరొకరికి ప్రాణధానం

అవయవదానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఆగష్టు 13 ప్రభాతవార్త: ప్రపంచ అవయవధాన దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ మైసమ్మ దేవాలయం వద్ద అవయవదాన అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి పలువురు పాల్గొని అవయవదానం చేస్తామని అంగీకార పత్రాల మీద సంతకాలు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ మనిషి బ్రతికి ఉండి అలాగే మృతి చెందిన తర్వాత కూడా మరొక వ్యక్తికి అవయవాలు దానం చేసి ప్రాణాలకు వెలుగునివ్వొచ్చునని, యువత అవయవదానంపై అవగాహన పెంచుకోవాలని, మృతి చెందిన తర్వాత మట్టిలో కలిసే ఆ అవయవాలు వృధా కానివ్వరాదని, మరొకరికి దానం చేసి ప్రాణ దాతలుగా నిలువాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గప్రసాద్, నర్సింహ్మ, వివేకానంద, బాబిదేవ్, సురేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

అందుబాటులో రాయితీపై ఎరువులు

-పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

కల్వకుర్తి, ఆగష్టు 13 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని పీఎసీఎస్ కార్యాలయంలో రాయితీపై రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పీఎసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు పంట రుణాలు, రుణమాఫీ కార్యక్రమం రైతులకు కొనసాగుతుందన్నారు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు 28-28-0,244 బస్తాలు, ఒక్కొ బస్తా ధర రూ.1680, 20-20-0-13 రకం 104 బస్తాలు, ఒక్కొ బస్తా ధర రూ.1130, డీఏపీ 50 బస్తాలు ఒక్కొ బస్తా ధర రూ.1350, 10-26-26 రకం 420 బస్తాలు ఒక్కొ బస్తా ధర రూ.1470, పోటాష్ 293 బస్తాలు ఒక్కొ బస్తా ధర రూ.1530, యూరియా 793 బస్తాలు ఒక్కొ బస్తా ధర రూ.266.50 అందుబాటులో ఉన్నాయని, రైతుల కోసం రాయితీపై ఎరువులు గోదంలో సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు రామునాయక్, సీఈఓ వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

బాల బాలికలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

ఇటిక్యాల ఆగష్టు 13 ప్రభాతవార్త : బాల బాలికలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని బాల్యవివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని మహిళా సంక్షేమ శాఖ అధికారి సుజాత. ఎంపీడీవో మహ్మద్ హజార్ మోహిద్దిన్ గ్రామ ప్రజలకు వివరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మునగాల గ్రామంలో గ్రామ బాలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల బాలికలు పనికి వెళ్లరాదని ప్రతి ఒక్కరూ చదువుకో వాలని బాల్యంలో వివాహాలు జరిపిస్తే తల్లిదండ్రులకు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే 1098. డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉదయ్‌కిరణ్, ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వంటలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పాన్‌గల్ ఆగష్టు 13 ప్రభాతవార్త : జిల్లాలో సిపిఐ పార్టీ పటిష్టతతోనే గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ విస్తృత స్థాయి సమావేశం కాకం కాశన్న అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డులు,. పింఛన్లు, కొత్త కాలనీలకు కరెంటు, రోడ్లు, డ్రైనేజీలు లేవన్నారు. పలు గ్రామాలకు మిషన్ భగీరథ కలుషిత నీరు వస్తుందన్నారు. కాల్వల పూడిక తీయక భీమా కే,ఎస్ ఐ నీళ్లు సరిగా రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేతేపల్లి భగత్ సింగ్ నగర్ కు కొత్త రేషన్ షాపు, బీసీ కొత్త ప్లాట్ లను సీసీ రోడ్లు, కరెంటు, తాగునీళ్లు, ఇందిరమ్మ ఇండ్లు రాలేదన్నారు. కేతేపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం, ఉమ్మడి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలన్నారు, కేతేపల్లిలో మండల కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు అద్వానంగా తయారైం దని, రూ.మూడు కోట్లతో నాగులకుంట వాగు పై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని పూర్తి చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేయాలని అవసరమైతే సమస్యలపై ధర్నా, రాస్తారోకాలు, నిరసనలకు సిద్ధం కావాలన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవటానికి ప్రతి సభ్యుడు కార్యకర్త కృషి చేయాలని కోరారు. మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, మాజీ వార్డు సభ్యుడు కమ్మావుల పెంటయ్య, మండల కమిటీ సభ్యుడు పెద్ద హనుమంతు, సీనియర్ నాయకులు కాకం చిన్న నారాయణ, చిన్న కురుమయ్య, ఆవుల హనుమంతు, మాలకుర్మయ్య, కాకంచిన్నరాముడు, హుస్సేన్,పరుశరాముడు, రామాంజనేయులు, కురువ పెంటయ్య, ఏఐటియుసి నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యాపథకం దరఖాస్తు చేసుకోండి

గద్వాల ఆగష్టు 13 ప్రభాతవార్త : గద్వాల జిల్లా నందు 2024-25 విద్యా సంవత్సరంనకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యాపథకం క్రింద దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డి. సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ఎస్సీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుటకు ఆర్థిక సహాయం అందించుటకు, టీఓఎఫ్ఈఎల్ / జిఆర్ఈ/ జిఎంఎటీ/ ఐఈఎల్‌టీఎస్ నందు ఉత్తీర్ణత సాధించిన అర్హులని, యూ.కె, యూ.ఎస్.ఏ,కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో విశ్వవిద్యాలయాలలో చదువుకునేందుకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు

యుద్ధాల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నాయి

◆ పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

◆ జిల్లా కేంద్రంలోని ఆవాజ్ నేతల నిరసన

వనపర్తి టౌన్ ఆగష్టు 13 ప్రభాతవార్త : అమెరికా సామ్రాజ్యావాదం అండతో ఇజ్రాయెల్ గత కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై సాగిస్తున్న దాడులు, మరణహోమాన్ని తక్షణమే ఆపాలని, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్ డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాలస్తీనా భూభాగంపైదాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.స్వతంత్ర పాలస్తీనా కోసం చర్యలు చేపట్టాలని, ఇజ్రాయెల్ దాడులతో మానవాళి వినాశనం నాశనం అవుతుందన్నారు. అమెరికా సామ్రాజ్యావాదం అండతో ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలు ప్రపంచ మానవాళికి వినాశనంగా మారిందని పాలస్తీనా పూ దాడులను ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి నాలుగు సార్లు తీర్మానం చేసినా ఇజ్రాయెల్ పట్టించుకోలేదన్నారు.అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలనుబేఖాతరు చేసిందని అన్నారు. ఆయుధాలనుఅమ్ముకునేందుకు అమెరికా సామ్రాజ్యావాదం ప్రపంచ దేశాల మధ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతున్నదని చెప్పారు.ఇజ్రాయెల్ విద్యార్థులకుఎలాంటి సహకారం అందిం చొద్దంటూ అమెరికా సహా అన్ని దేశాల్లోని విద్యార్థులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇది పాలస్తీనా మీద జరుగుతున్న దాడి కాదనీ, మానవాళి మీద, ప్రపంచ శాంతి మీద జరుగుతున్న దాడి అనీ,అభివర్ణించారు.మోడీప్రభుత్వం ఇజ్రాయెల్‌కుడ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేసి పరోక్షంగా ఆయుద్ధంలో భాగస్వామిగా మారిందని విమర్శించారు.ఆనిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం తక్షణమే ఉఁ సంహరించుకోవాలని డిమాండ్‌చేశారు.పాలస్తీనాకు ప్రపంచ ప్రజలంతా అండగా ఉండాలనీ,సామ్రాజ్య వాదానికివ్యతిరేకంగా నిలబడాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మునీరుద్దీన్, వన పర్తి పట్టణ పెద్దలు వారిస్ మౌలానా, ఆవాస్ నాయకులు ఖలీల్ ప్రజా సంఘాల నాయకులు డివైఎఫ్ఐ రాజశేఖర్, మహేష్, బాబు, రాము, ఐద్వా అధ్యక్షురాలు సాయిలీల, ఉమా నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆవాజ్ జిల్లా నాయకులు

పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి

మాగనూర్,ఆగష్టు 13 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని హరే రామ హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతిపాదనను ఉప సంహరించుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పుంజనూరు ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని సంవత్సరాల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంటచేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో కార్మికులు అప్పులపాలవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ. 500లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలుకు శ్రీకారంచుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైనా గ్యాస్‌ను సబ్సిడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేలు వేతనం అమలు చేయాలని అన్నారు.కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈనెల 21న రాష్ట్ర విద్య కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకుడుభరత్‌కుమార్,మధ్యాహ్న భోజనకార్మిక సంఘం మండల నాయకులు ప్రమీల, లక్ష్మీదేవి, గౌసియా, మైముదా, శంకరమ్మ, మహబూబి, ఉమాదేవి, సురేఖ,ఎస్.వద్మ, పార్వతి, బి. అంజమ్మ, లలిత, మారెమ్మ, మంగమ్మ, స్వర్ణలత, నర్మద పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

సిసికుంటలో బంద్ ప్రశాంతం

హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నచింతకుంట,ఆగష్టు 13 ప్రభాతవార్త: బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాలపై దాడులను నిరసిస్తూ మంగళవారం చిన్న చింతకుంట మండల కేంద్రంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా హిందూసంఘాల ఐక్యవేదిక నేతలు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాలపై దాడులే కాకుండా హిందూమహిళలపై అకృత్యాలకు పాల్పడుతూ హింసకాండకు పూనుకున్నారనిదీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు.హిందువులపై దాడులను నిరసిస్తూ వ్యాపారసంస్థలు, ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను మూసేశారు. గ్రామ పురవీధుల గుండా ద్విచక్ర వాహనాలతో హిందూ సంఘాల నేతలుర్యాలీ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా ఏఎస్ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ బంద్ కార్యక్రమంలో హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న దృశ్యం

మక్తల్,ఆగష్టు 13 ప్రభాతవార్త: బంగ్లాదేశ్‌లోని హిందూ దేవాల యాలు, ప్రజలపై జరుగుతున్న హింసాకాండను నిరసిస్తూ మంగళవారం మక్తల్ మండలంలోని జక్లేర్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా 167వ జాతీయ రహదారిపై బైఠాయించి,సేవ్ బంగ్లాదేశ్, సేవ్ హిందూస్ నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, హిందువులకు తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ధర్మవరంలో ఉచిత బస్సుపాసుల వితరణ

ఇటిక్యాల ఆగష్టు 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని మంగళవారం ధర్మవరం గ్రామంలో వనపర్తి డిపోకు చెందిన అధికారులు వికలాంగులకు బస్సుపాస్ లను వితరణ చేశారు. ఈ పాసులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఇచ్చిన పాసులతో వికలాంగులు తెలంగాణలో ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్,డీలక్స్ బస్సులలో ఆఫ్ చార్జీతో ప్రయాణించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బస్ డిపో ఆంజనేయులు గౌడ్ బస్ పాస్ ఇంచార్జి, రాములు యాదవ్, ధర్మవరం గ్రామ మాజీ సర్పంచ్ మధు నాయుడు, రమణారెడ్డి, భాస్కర్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ఇటిక్యాల ఆగష్టు 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో ని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు బీసన్న ఇటీవల బదిలీ అయ్యారు. ఈసందర్భంగా మంగళవారం పాఠశాలలో బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయుడు బీ సన్నకు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు, స్కూల్ చైర్మన్, గ్రామ పెద్దలు మాట్లాడుతూ . గత 11, సంవత్సరాలుగా ఉపాధ్యాయుడు బీసన్న మా గ్రామంలో పిల్లలకు మంచి విద్యను అందించడం జరిగిందని అంతేకాక గురుకుల సీట్లు విషయంలో కూడా ఎలాంటి కోచింగ్ లేకుండా పిల్లలకు మంచి విద్యను అందించి అనేక మంది పిల్లలకు సీట్లు రావడంలో కృషి చేశారన్నారు. అంతేకాక పిల్లలకు విద్య పట్ల ప్రోత్సహించడంలో ముందుండేవారని. ఇలాంటి ఉపాధ్యాయుడు మాగ్రామం నుండి బదిలీ కావడం చాలా బాధాకరంగా ఉందని ప్రతి ఒక్క ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని ఉపాధ్యాయుడు ఎక్కడ ఉన్నా మా గ్రామంలో ఉన్నటువంటి పిల్లలకు మంచి విద్య అందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు గోపినాథ్, స్కూల్ చైర్మన్, లలిత, అంగన్వాడి టీచర్ మార్తమ్మ, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రాధాకృష్ణా రెడ్డి, సర్వారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, అనంత రెడ్డి, డీలర్ రామాంజనేయులు, హనుమంతు,అంబేద్కర్ యూత్ రాముడు, సులేమాన్, భాస్కర్, కళ్యాణ్, విద్యార్థులు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

వీపనగండ్ల ఆగష్టు 13 ప్రభాతవార్త: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయును బదిలీ చేసిన విషయము తెలిసిందే అయితే వీపనగండ్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి కృష్ణ శేఖర్ మౌలానా శ్వేత బదిలీ కావడం జరిగింది. అయితే వారికి నూతనంగా వచ్చినటువంటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగాస్తునికి బదిలీ అనేటటువంటిది తప్పనిసరి అని వారు అన్నారు. అయితే అందులో ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు మరీ ఎక్కువ అని తెలిపారు. ఉపాధ్యాయులు భావిభారత పౌరులను తయారు చేసే వారి భవిష్యత్తును నిర్ధారించే గురువులు అవసరమని వారి విద్యార్థులు ఎప్పటికి గుర్తుంచుకునే వృత్తి అని వారు తెలిపారు. ఈ ప్రాంతంలో మాకు ఎంతో సహాయ సహకారాలు అందాయని ఇక్కడ పనిచేయడం మాకు ఆనందదాయకంగా ఉన్నదని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిని విస్తరించాలని వినతి

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరితో కొమ్ముగోని శ్రీనివాస్‌గౌడ్

వెల్దండ, ఆగస్టు 13 ప్రభాతవార్త: హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిని విస్తరించాలని కేంద్ర రోడ్డు భవనాల శాఖ మాత్యులు నితిన్ గడ్కరిని మండలపరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముగోని శ్రీనివాస్‌గౌడ్‌కోరారు.ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మంగళవారం కేంద్ర రోడ్డు భవనాల శాఖ మాత్యులు నితిన్ గడ్కరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిని విస్తరించాలని కోరడంతో కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

పాఠశాలను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

ఉట్కూర్,ఆగష్టు 13 ప్రభాతవార్త : ఉట్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో స్కూల్ యూనిఫాంలు కుట్టు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులకు సరిపడా స్కూల్ యూనిఫామ్ సకాలంలో అందించాలి జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు.ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్స్ సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఉట్కూర్ గ్రామ పంచాయతీ మండల పరిధిలోని ఎంపిడిఓ ధనుంజయగౌడ్, ఎంపిఓతో సమావేశమై పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షపు నీరు ఇంకుడు గుంతల ద్వారా ఇంకిపోయేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్‌డిఏ అడిషనల్ డిఆర్‌డిఏ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్

వెల్దండ, ఆగస్టు 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం, గంగాధరి శేఖర్‌లు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్ బాధితులను వేర్వురుగా పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాస్, రమేష్‌యాదవ్, నారాయణనాయక్, మాజీ సర్పంచ్ అంతయ్య, యాదయ్య,గ్రామస్తులు వెంకోబా, జంగయ్య, బాలకృష్ణ, రమేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

ఎల్ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే

ఎల్ఓసి కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి

నారాయణపేట టౌన్,ఆగష్టు 13 ప్రభాతవార్త: నారాయణపేట మండలం పెరపల్ల గ్రామానికి చెందిన బి. అనంతయ్య గత కొంతకాలగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చికిత్స అయ్యే ఖర్చును ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని అనంతయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికా ండ్డి రెండు లక్షలయాభై వేల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. అందుకు సంబంధించిన ఎల్ఓసి కాపీని మంగళవారం నారాయణపేటలోని సివిఆర్ భవన్‌లో ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ఓసి పంపిణీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి శంకర్, వెంకటప్ప, శివారెడ్డి తదితరులు పాల్గొన

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

తెల్కపల్లి,ఆగష్టు 13 ప్రభాతవార్త : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరేకృష్ణ సంస్థకు అప్పజెప్పాలని నిరసిస్తూ వాటిని వెనక్కి తీసుకోవాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరేకృష్ణ అప్పజెప్పాలని ప్రయత్నాలు ముమ్మరం చేసిందని ఇది అమలు అయితే రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల మంది ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. ఒకవేళ స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పితే నాణ్యత లోపించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పౌష్టిక ఆహారానికి దూరమయ్యే ప్రమాదం ఉందని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పదివేల వేతనం ఇవ్వాలని పెండింగ్ బిల్లులు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు మండల కార్యదర్శి ప్రశాంతి, కోశాధికారి పుష్ప, సిఐటియు మండల నాయకులు విజయ్‌గౌడ్, సరస్వతి, పార్వతమ్మ, నేరెడు చెన్నమ్మ, లక్ష్మి, బంగారమ్మ, రాములమ్మ, పద్మ, గోవిందమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

వృద్ధాప్య వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

తెల్కపల్లి,ఆగష్టు 13 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ ఆధ్వర్యంలో తెల్కపల్లి మండల పరిధిలోని కార్వంగ గ్రామంలో బుధవారం నిర్వహించే ఉచిత వృద్ధాప్య వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా. సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు స్థానిక ఆయుర్వేద ఆసుపత్రి దగ్గర నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ వయో వృద్ధుల అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని 50 సంవత్సరాల వయసు దాటిన వారందరూ వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా. సురేష్ తెలిపారు.వైద్య శిబిరం డా.మంజుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డా. భానుప్రకాష్, ఫార్మాసిస్టులు గోవిందు, భాస్కర్, మురళీకృష్ణ, స్థానిక ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. రోగులు వైద్య శిబిరానికి వచ్చే టప్పుడు తప్పకుండా ఆధార్ కార్డును తీసుకురావాలని వారు తెలిపారు.

అకాడమిక్ బోధకులను నియమించడం పట్ల హర్షం

మక్తల్ టౌన్,ఆగష్టు 13 ప్రభాతవార్త : మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో 48 మంది అకాడమిక్ బోధకులను నియమించడం కోసం ప్రక్రియ ప్రారంభించడం ఎంతో హర్షణీయమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల శాఖ అధ్యక్షులు రవిందర్, కార్యదర్శి రాకేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బోధకులను నియమించడం వల్ల విద్యార్థులకు ఎంతో న్యాయం జరుగుతుందని అన్నారు. బదిలీ పొందిన ఎస్జీటి ఉపాధ్యాయులను రిలీవ్ చేసిన తర్వాత బోధకులను నియమిస్తే పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందని అన్నారు. ఇంకా కొన్ని పాఠశాలల్లో సంఖ్యకు అనుగుణంగా అదనంగా కొంతమంది బోధకులను కేటాయించాలని కోరారు.

డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని వినతి

మక్తల్ టౌన్,ఆగష్టు 13 ప్రభాతవార్త : ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉపాధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఎన్నో ఉద్యమాలు, పోరాటలు చేస్తే ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఏర్పాటు చేసి సంవత్సర కాలం గడిచినా ఇప్పటి వరకు ఎటువంటి నియామకాలు చేపట్టడం లేదు. విద్యార్థులకు కనీసం కూర్చోవడానికి బెంచీలు లేవు. ఇచ్చిన విద్యార్థులు నేలపైన కూర్చుని పాఠాలు వింటున్నారని తెలిపారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు తగిన సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతు, జిల్లా నాయకులు శేఖర్, నాయకులు నవీన్, గోపి,నరేష్, అంబ్రేష్, నవీన్, శ్రీకాంత్, సునిత, నిచత, నర్మద, జ్యోతి, శశికళ, ఉపేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

అయిజ ఆగష్టు 13,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మంగళవాం పట్టణంలోని బిజెపి నాయకులు యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ నుండి గాంధీ చౌక్, సంతబజార్ ,అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా రాయచూర్ చౌరస్తా వరకు, హర్ ఘర్ తీరంగా యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ జెండా చేతబూని ఆగష్టు 13 నుండి 15 వరకు నిర్వహించబోయే హర్ ఘర్ తీరంగా అభియాన్లో భాగంగా, ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలానే నినాదంతో యాత్ర నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడి కొండ భీమ్ సేన్ రావ్, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు నరసింహయ్య శెట్టి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రదీప్ స్వామి, కంపాటి భగత్ రెడ్డి, లక్ష్మణాచారి, రాజశేఖర్, లక్ష్మణ్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాల్‌పేట ఆగష్టు 13 ప్రభాతవార్త: గోపాల్‌పేట మండల కేంద్రంలో మంగళవారం రోజు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజెపిఎం మండల అధ్యక్షుడు శివ అధ్యక్షతన బిజెపి మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బి శ్రీశైలం, రామన్న, వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఆగష్టు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో జాతీయ నాయకుల విగ్రహాలను శుద్ధిచేసి వారిని పూలమాలతో వేసి వారిని స్మరించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. జాతీయ నాయకుల ఆశయాలను సిద్ధించే విధంగా ప్రజల్లోకి వెళ్ళాలని, భవిష్యత్ తరాలు జాతీయ నాయకులను గౌరవించే విధంగా ప్రజల్లోకి వెళ్ళాలని, భవిష్యత్ తరాల జాతీయ నాయకులను గౌరవించే విధంగా మన కోసం, భవిష్యత్ తరాల కోసం స్వాతంత్ర పోరాటం చేసిన వారి ప్రాణ త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్యం రావడం జరిగింది. కాబట్టి జాతీయ నాయకులను స్మరించుకొని, వారి ఆశయాలను పిల్లలకు, పెద్దలకు, మహిళలకు అన్ని సామాజిక వర్గాలకు తెలియజేసే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల బిజెపి అధ్యక్షులు రాకాసి అరవింద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నాగరాజు, అశోక్ రెడ్డి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అరుణమ్మ, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

పానుగల్ ఆగష్టు 13 ప్రభాతవార్త: మండల నూతన ఎస్సైగా పదవి బాధితుల స్వీకరించిర శ్రీనివాస్ యాదవ్‌ను మంగళవారం కాంగ్రెస్ నాయకులు రాము యాదవ్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని కోరారు. ఎస్ఐని కలిసిన వారిలో మాజీ సర్పంచులు వెంకటయ్య యాదవ్ బాలస్వామి కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య హనమంతు నిరంజన్ నగేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నగదు పారితోషకం

పాన్‌గల్ ఆగష్టు13 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023-24 సంవత్సరంలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు మాజీ ఎంపీపీ అన్నె నారాయణ నగదు పారితోషకం అందజేశారు. మంగళవారం కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్య అభివృద్ధి కోసం విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక తన వంతు సహకారంగా ప్రతిభ చాటిన ప్రథమ ద్వితీయ స్థానంలోప్రతిభ సాధించిన విద్యార్థులకు పారితోషకం అందజేయడం. జరుగుతుంద న్నారు ప్రతి విద్యార్థి విద్యలో ఉన్నతంగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న మాజీ ఎంపీపీ అన్నే నారాయణ

అదిగో పులి ఇదిగో అడుగు..

- చిరుతను చూసామంటూ ప్రచారం
- ప్రాణభయంతో వణుకు..
- కర్రలతో గస్తీ కాచిన గిరి'జనం'
- ఆందోళన వద్దన్న అధికారులు

చిరుత సమాచారంతో వచ్చిన రెస్క్యూ టీం

బిజినపల్లి,ఆగష్టు 13 ప్రభాతవార్త: అదిగో పులి వామ్మో పులి ఈ రకమైన వదంతులు, భయాందోళనలు ఇప్పుడు గంగారం పరిధిలోని పెద్దతడా, కేసరిబండ తండాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో గిరిజన ప్రజలు ప్రాణభయంతో వణికిపోతున్నారు. దీంతో పులిని చూశామంటూ వదంతులను ప్రచారం చేయొద్దని ఫారెస్టు అధికారులు ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం గిరిజనులు రాం దాస్ ఇస్లావత్ శ్రీను బాబీలు కేసరి బండ సమీపంలోని మిద్దె బాల్‌రెడ్డి, పొలాల వద్ద చిరుతను చూశామంటూ తండాల్లోని తోటి వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సమీప అడవుల్లో గత కొన్ని నెలల క్రితం చిరుత పులులు సంచరిస్తున్నాయని అటవీ శాఖ అధికారులు సమీప తండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పడంతో ఏ జంతువును చూసిన గిరిజనులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. కొందరైతే కనిపించిన జంతువును ఫొటోలు దించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. తిరిగి మంగళవారం అదిగో పులి ఇదిగో అడుగు అంటూ అర్ధరాత్రి దాకా గిరిజనులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. పంట పొలాల్లో కనిపించిన పాదముద్రలను చూసి ఇవి ఖచ్చితంగా చిరుత పులి అడుగులేనంటూ అటవిశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఎఫ్ఆర్ఓ వి.దేవరాజ్‌తో పాటు రెస్క్యూటీం గిరిజన తండాకు చేరుకుని చిరుత కనిపించిందన్న ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ చిరుతకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదని గిరిజనులు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. పంట పొలాల్లో మంగళవారం ఉదయం అక్కడక్కడ కనిపించిన పాదముద్రలను బట్టి పులి ఆనవాళ్లు లేవని గోల్డెన్ ఫాక్స్ అడుగు జాడలుగా అంచనా వేశారు. సాయంత్రం పొద్దుపోయే వరకు సైతం అటవీశాఖ అధికారులు సమీప గంగారం ఫారెస్టు బీట్‌లో రెస్క్యూ టీంతో అటవి ప్రాంతంలో తిరిగిన అధికారులు వదంతులు నమ్మొద్దని సూచించారు. అటవి జంతువులు కనిపించినట్లయితే వెంటనే సమాచారం అందించాలని గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని ఒంటరిగా ఎవరు పొలాల వద్దకు వెళ్ళవద్దని సూచనలు జారీ చేశారు. పంట పొలాల్లో ఉచ్చులు, విద్యుత్ షాక్‌లు ఏర్పాటు చేయవద్దని అటవీ జంతువులకు హాని కలిగించొద్దని సూచించారు. పంట పొలాల వద్ద పశు సంపదను కట్టి ఉంచవద్దని తండాల్లోని తమ ఇండ్ల వద్దకే పశు సంపదను తెచ్చుకోవాలని సూచించారు. గంగారం ఫారెస్టు బీట్ ప్రాంతంలో ఉన్న చిరుత పులుల సంచారంపై ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని ఎప్పటికప్పుడు కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతున్నట్లు అధికారులు చెప్పారు. అడవి ప్రాంతం నుండి చిరుతలు మైదాన ప్రాంతాలకు వచ్చే అవకాశం లేదని గిరిజనులకు ధైర్యం చెప్పారు. తండాల సందర్శనలో ఫారెస్టు అధికారులు ఎఫ్ఆర్ఓ వి. దేవరాజ్ సెక్షన్ ఆఫీసర్ యు. చంటి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ రెస్క్యూ టీం బయోలాజిస్ట్ మహేందర్, సిబ్బంది విష్ణు, శ్రీనివాస్, బాలస్వామి, ఖాజా తదితరులున్నారు.

గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్టు అధికారులు

ప్రభుత్వ హాస్పిటల్‌లో మరమ్మత్తులను త్వరగా పూర్తి చేయాలి

- రోగులకు ఇబ్బంది కాకుండా ఆక్సిజన్ ప్లాంటును వినియోగంలోకి తీసుకురావాలి
- పుట్టిన బిడ్డలకు ఆక్సిజన్ సౌకర్యం కల్పించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 13 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేసి ఆక్సిజన్ ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి భవనం పరిసరాలతో పాటు శవాగారం, కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆక్సిజన్ ప్లాంట్ స్టాఫ్ రూమ్, పాథాలజి గదులను పరిశీలించారు. ఇప్పటికే మంజూరు అయిన మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేయాలని, అదేవిధంగా శ్రీ భారత్ ఫార్మా ద్వారా ఏర్పాటు చేస్తున్న నూతన ఆక్సిజన్ ప్లాంట్ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తిగా చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పనులు నాణ్యతతో చేయాలని, మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు కావాలంటే ఇస్తానని, వెంటనే ప్రతిపాదనలు పెట్టాల్సిందిగా ఆదేశించారు. మతా శిశు సంరక్షణ కేంద్రంలో సైతం అప్పుడే పుట్టిన బిడ్డల వార్డుకు ఆక్సిజన్ సౌకర్యం అందించే విధంగా మరో ఆక్సిజన్ ప్లాంట్ అక్కడ నెలకొల్పాలని శ్రీ భారత్ ఫార్మా సిబ్బందిని సూచించారు. ఆసుపత్రి సుపరిండెంట్ రంగారావు, టి.ఎస్.యం.ఐ.డి.సి.డి ఈ లు శివ, సాదిక్, ఆర్.యం.ఒ కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్‌తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఇసుక రీచులు ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలి: జిల్లా కలెక్టర్

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు13 ప్రభాతవార్త: జిల్లాలో గృహ అవసరాల కు ఉపయోగించే విధంగా మరికొన్ని ఇసుక రీచులు ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఖనిజ నిల్వల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్ ల అనుమతుల పై సమీక్షించారు. 2016 సంవత్సరంలో ఉక చెట్టు వాగు రీచ్ నుండి టి.ఎస్. యం.ఐ.డి.సి వారికి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, గత సంవత్సరం వాగులో నీరు చెరడంతో ఇసుక తరలింపు నిలిచిపోయింది. నిలిచిపోయిన ఊక చెట్టు వాగు రీచ్ నుండి తిరిగి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా సదరు సంస్థ దరఖాస్తు చేసుకున్నదని ఏ.డి మైన్స్ కమిటీ దృష్టికి తీసుక వచ్చారు. స్పందించిన కలెక్టర్ కమిటీ సభ్యులు రీచ్ ను సంయుక్తంగా పరిశీలించి ఇసుక తీసుకునేందుకు ఉన్న నివేధిక రూపంలో ఇవ్వాల్సిందిగాకమిటీ సభ్యులను ఆదేశించారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో గృహ నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక తీసుకోవడానికి కొత్త రీచ్ లు ఉంటే తహశీల్దార్లతో మాట్లాడి వివరాలు సేకరించాలని మైన్స్ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఏ డి మైన్స్ అధికారి గోవిందరాజులు, మిషన్ భగీరథ ఈ.ఈ మేఘారెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి మోహన్, ఇరిగేషన్ శాఖ అధికారులు, డి.పి.ఒ రమణ మూర్తి, తహశీల్దార్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మంచి చేయడమే కార్పొరేషన్ అంతిమ లక్ష్యం

వనపర్తి రూరల్ ఆగష్టు 13 ప్రభాతవార్త: మాజీ మంత్రి, ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు పెద్దలు చిన్నారెడ్డి రైతులకు సేవ చేయాలనే ఆలోచనతో ఎంతో పట్టుదలతో ఈ జిల్లాలో 1993 లో విత్తనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. 2013 లో భవనాల నిర్మాణం చేశారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో సంతను ఇక్కడ ఏర్పాటు చేశారో ఆ ఉద్దేశం నెరవేరేలా సంస్థను నిలబెడతాం, విత్తన ఉత్పత్తి పెరుదలకు, మార్కెట్‌లో ముందు ఉండాడనికి ఏం చేస్తే బాగుంటుందని రైతుల నుంచి పలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. రైతులు సూచించిన విషయాలను అధికారులతో చర్చించి సాధ్యమైనంత వరకు అమలు పరుస్తాం, కార్పొరేషన్ అందించిన విత్తనాలతో రైతులకు ఏమైనా అన్యాయం జరిగితే కార్పొరేషన్ తో పాటు ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. ప్రైవేట్ కంపెనీలో అందించే విత్తనాలతో ఏదైనా జరగకూడనిది జరిగితే చాలావరకు ఆ ప్రైవేటు కంపెనీలలో బాధ్యత వహించవు మార్కెట్లో దొరికే ధరకన్నా తక్కువ ధరకు విత్తనాలు రైతులకు అందించే ప్రయత్నం చేస్తాం. కార్పొరేషన్ అందించే విత్తనాలు రైతుల కొనుగోలు చేయాలి. చుట్టుపక్కల రైతులు కార్పొరేషన్ అందించే విత్తనాలు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాలి. రైతులకు మంచి చేయడమే కార్పొరేషన్ అంతిమ లక్ష్యం విత్తన ఉత్పత్తిదారులైన రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేపడుతాం రైతులు ధాన్యాన్ని దించే సమయంలో చెల్లించే హమాలి ఖర్చులు రైతులపై భారం పడకుండా చూస్తాము, వనపర్తి జిల్లాలో ఉన్న రైతుల కష్టసుఖాలు తెలుసుకొని వ్యవసాయపరంగా వారికున్న సమస్యలను తొలగించడానికి వనపర్తి జిల్లాకు వచ్చాం రాష్ట్ర సీడ్స్ కార్పొరేసన్ తీసుకోస్తాం ఒక్కో జిల్లాలో ఒక్కో రకమైన పంటలు పండిస్తున్నారు. ఆ జిల్లాలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలు అందిస్తాం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుంది, మాయ మాటలు చేప్పి ప్రైవేట్ కంపెనీలో రైతులను మోసం చేస్తున్నాయి. కానీ కార్పొరేషన్ ఎప్పుడు రైతులను మోసం చేయలేదు ఇకముందు కూడా చెయదు, తెలంగాణలో ఉన్న వాతావరణ పరిస్థితులు కనుగుణంగానే విత్తనాలు తయారు చేసి రైతులకు అందిస్తాం, అనంతరం రైతులు, అధికారులతో కలిసి జిల్లాలోని విత్తన అభివృద్ధి సంస్థ గూడెంలోని పరిశీలించి, మొక్కలు నాటారు, అంతకుముందు వనపర్తి జిల్లాలోకి ఆయన రాగానే రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు కప్పి సన్మానించారు, ఈ కార్యక్రమంలో విత్తన కార్పొరేషన్ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్,జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మాజీ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విత్తన కార్పొరేషన్ ఆర్ ఎం రాజీవ్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి

మున్సిపల్ కార్మికుల వంటావార్పు

జడ్చర్ల,ఆగష్టు 13 ప్రభాతవార్త : మున్సిపాలిటీ కార్యాలయం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, శానిటేషన్ కార్మికుల అండ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గత 8 రోజుల నుండి విధులు చేసుకుంటూ వారి పోరాటాలు కొనసాగించి నిరసనలు, దశలవారి పోరాటాలు చేస్తుంటే, కొందరు కౌన్సిలర్లు జోక్యం చేసుకుని, మీరు సమ్మె చేసే ధర్నా చేసే హక్కు ఉందా అంటూ ధైర్యం ఉందా అంటూ, కమిషనర్‌కు అనుకూలంగా మాట్లాడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ దుర్భాషలాడడంతో కార్మికులకు కౌన్సిలర్లకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కార్యక్రమంలో సామాజిక వేత్త సీనియర్ సిటిజన్ సభ్యులు అనిల్‌కుమార్ కార్యక్రమానికి ఆయన సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఈ వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు సంఘీభావంగా మేమున్నామని భరోసా ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రి వద్దకైనా మీ సమస్యల కోసం మీ వెంట నేను రావడానికి సిద్ధమని సంఘీభావం తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్, పట్టణ కమిటి అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు కేశవులు, బండి నరసింహ,అంజమ్మ, అలివేలు, యాదమ్మ, స్వరూప, శ్యామల, వాటర్‌సప్లై విభాగం, ఫిట్టర్ యాదయ్య, వాటర్‌మెన్‌లు చంద్రమౌళి, ఆర్.శంకర్,రాజు, శివకుమార్, కేశవులు కురుమూర్తి, 100 మంది కార్మికులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గం.లకు కమిషనర్ చర్చలకు పిలిచారు. కార్మికుల డిమాండ్ల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు పోయినప్పుడుఅయినా నేలపైనకూర్చుని కార్మికులతో చర్చలు జరిపారు. కార్మికులు రాష్ట్ర కమిటి సభ్యుల ఆధ్వర్యంలో చర్చలు చేస్తామన్నారు.

భక్తి శ్రద్ధలతో బోనం సమర్పణ

జడ్చర్ల,ఆగష్టు 13 ప్రభాతవార్త: బోనంతో రేణుక ఎల్లమ్మ దేవాలయానికి బాదేపల్లి పట్టణంలో మంగళవారం విద్యానగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శ్రావణమాసాన్ని పుర స్కరించుకుని బోనంతో వేణుగోపాల్‌గౌడ్ శ్రీలత కుటుంబ సమేతంగా రేణుక ఎల్లమ్మ దేవాలయానికి బోనాల సందర్భంగా డప్పు మేళాలతో ఊరేగింపు రేణుక ఎల్లమ్మకు బోనంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, మహిళలు కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో బాలమణి, శ్రీలత,నిర్వాహకులు గోనెలరాధాకృష్ణ,నరెందర్‌గౌడ్, కర్ణాకర్ గౌడ్, నర్సింలుగౌడ, గోపాల్‌గౌడ్, నారాయణ పాల్గొన్నారు.

బోనంతో భక్తులు

రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

జూరాల, శ్రీశైలం నుంచి నీటిని వదులుతున్న కేఎల్ఐ డీ-82 కాల్వలకు నీరు ఇవ్వలేకపోవడంతో మన ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. కేఎల్ఐ కాల్వలు పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయిందని, వర్షభావ పరిస్థితులు ఏర్పడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకపోవడం, విజయడైరీ ద్వారా పాల రైతులకు బిల్లులు అందించక రైతును అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ రైతు నడ్డి విరుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. చివరి ఆయకట్టు వరకు ఎమ్మెల్యే ఎప్పుడు నీరందిస్తారో స్పష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పుట్ట రాంరెడ్డి, భాస్కర్‌రావు, శేఖర్ ముదిరాజ్, చల్లా మధుసూదన్‌రెడ